“ఎవరైతే మనకు (విశ్వాసులకు) వ్యతిరేకంగా ఆయుధాలు ఎత్తుతాడో, వాడు మనలోని వాడు కాడు.”

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారని అబీ మూసా అల్ అష్అరి రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “ఎవరైతే మనకు (విశ్వాసులకు) వ్యతిరేకంగా ఆయుధాలు ఎత్తుతాడో, వాడు మనలోని వాడు కాడు.”
[దృఢమైనది] [ముత్తఫిఖ్ అలైహి]

ముస్లిములను భయపెట్టడానికి లేదా వారిని దోచుకోవడానికి, వారికి నష్టం కలిగించడానికి ఎవరైతే ఆయుధాలను ఎత్తుతారో వారికి వ్యతిరేకంగా ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హెచ్చరిస్తున్నారు. అన్యాయంగా, అధర్మంగా ఎవరైతే అటువంటి పనికి పాల్బడుతారో అటువంటి వాడు ఘోరాతి ఘోరమైన పాపం చేసినవాడు అవుతాడు. అటువంటి వాడు ఈ కఠినమైన హెచ్చరికకు పాత్రుడవుతాడు.

https://sunnah.global/hadeeth/te/show/2997